# డీట్రిక్ కథ



★ ★ ★

ట్యూటానిక్ ఇతిహాసాలలో చక్కని కథలు ఎన్నో ఉన్నాయి. వాటిలో డీట్రిక్ కథ ఒకటి. ఇతర కథలు కూడా వీలువెంట ప్రచురించ దలచాము.

★

★

★



పూర్వం బెర్న్ సామ్రాజ్యాన్ని డీట్‌మర్ మహారాజు పరిపాలిస్తూ ఉండేవాడు ఆయన గొప్ప పరాక్రమవంతుడు ఉత్తముడు ఆ మహారాజుకో అందాల కుమారుడు అతనిపేరు డీట్రిక్ కుమారునకు విరోచితమైన విద్యలన్నింటిలోను ప్రావీణ్యం గరిపి, గొప్ప యోధుడుగా తయారు చెయ్యాలని మహారాజు సంకల్పించాడు

ఒకరోజున డీట్‌మర్ మహారాజు కొలువుతీరి ఉన్నాడు మంత్రులు, సేనానులు, ఇతర ప్రముఖులు వారివారి స్థానాలలో కూర్చుని వున్నారు ఇంతలో ఒక యోధుడు అక్కడికి వచ్చాడు అతడే వాల్డేబ్రాండ్ బెర్న్ సామ్రాజ్యంలో ఆపేరు వినని వాళ్ళుంటూలేరు అతడు అనేక యుద్ధాలలో తన పరాక్రమం ప్రదర్శించి శత్రువులను హతమార్చినవాడు ఖడ్గ విద్యలోను ఇతర అస్త్ర విద్యలలోను అతనికి అతడేసాటి అనిపించుకున్నాడు డీట్‌మర్ మహారాజు ఆ యోధుణ్ణి యథోచితంగా గౌరవించి, తన ఆనందాన్ని ప్రకటించాడు తన కుమారునకు అస్త్రవిద్యలు నేర్పి మహాయోధుడుగా చేయగల గురువు ఇతడేనని మహారాజుకు అనిపించింది వెంటనే డీట్రిక్ రాకుమారుణ్ణి అక్కడికి రప్పించాడు రాకుమారునకు అప్పటికింకా ఏడు సంవత్సరాలన్నా నిండలేదు మహారాజు ఆ పసవాని చెయ్యి హిల్డేబ్రాండ్ చేతిలోఉంచి, 'ఓ యోధుడా! నీ పరాక్రమం, నీధైర్య సాహసాలు ఎరుగనివాళ్ళులేరు ఈ రాకుమారుణ్ణి నీ అంతటివాణ్ణి చెయ్యి ఇదే నా కోరిక అని గంభీరంగా అన్నాడు

డీట్రిక్ రాకుమారుణ్ణి వాల్డేబ్రాండ్ వాత్సల్యంతో దగ్గరకు తీసుకున్నాడు ఆ నాటినుండి వానికి శిక్షణ ప్రారంభించాడు క్రమ క్రమంగా డీట్రిక్ రాకుమారుడు వాల్డేబ్రాండ్‌కు తెలిసిన విద్యలన్నీ నేర్చుకున్నాడు కత్తిసాములోనైతేనేమి, ముష్టియుద్ధంలోనైతేనేమి, ఇతర ఆయుధాల ప్రయోగంలోనైతేనేమి హిల్డేబ్రాండ్ అంతటివాడయ్యాడు గుర్రపుస్వారీలో ఆరితేరాడు అతని బుద్ధి కుశలత, సామర్థ్యంచూచి వాల్డేబ్రాండ్ హృదయం ఆనందంతో నిండిపోయింది వ రి గురుశిష్య సంబంధం రాను రాను స్నేహంగా పరిణమించింది ఒకరి నొకరు విడిచి ఉండలేనంతగా ఆ స్నేహం వృద్ధిచెందింది

డీట్రిక్ రాకుమారుడు పెరిగి పెద్దవాడయ్యాడు మానూగు మీసాల నూత్నయౌవనం అతని రూపురేఖలను తీర్చిదిద్దింది నిరంతర వ్యాయామంవల్ల అతని శరీరం వజ్రతుల్యమైంది కండలు తిరిగిన అతని బాహువులు విశాల వక్షస్థలం అతడు మహాయోధుడని చెప్పక చెబుతున్నాయి ఉత్సాహం అతని కన్నులలో తొణికిసలాడుతోంది తన విద్య, పరాక్రమం ప్రదర్శించేందుకు తగిన అవకాశం కోసం ఆ రాకుమారుడు ఎదురు చూస్తున్నాడు

ఇలా ఉండగా గ్రిమ్, వాల్డే అనే రాక్షసదంపతులు బెర్న్ సామ్రాజ్యంలో ప్రవేశించి, నానా భీభత్సం చేస్తున్నారు గ్రామాలకు గృహాలు తగులబెట్టి ప్రజలను హింసిస్తున్నారు ఎందరో గ్రామీణులు వారి దుండగాలకు బలి అయ్యారు డీట్‌మర్ మహారాజు ఈ వార్తలువిని ఉగ్రుడయ్యాడు వెంటనే పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని ఆ

(35-వ పేజీ చూడండి)



# డీట్రిక్ కథ

పోగా పోగా డీట్రిక్‌కి ఒక భవనం కనిపించింది అది వి అనే రాక్షస యోధుని భవనం అక్కడ గు ఎల్పి, డీట్రిక్ లోపలికి వెళ్ళాడు సౌధం కాపలాదారుడు అతనికి ఎదురయ్యాడు వాడు ఒక రాక్షసుడు వర్జినల్ రాణి నివసించే జరాస్‌పంట్ భవనం ఎక్కడ ఉన్నదని డీట్రిక్ వానిని అడిగాడు వాడు ఆ రాకుమారునికి మార్గం చూపాడు డీట్రిక్ ఆ దిక్కుగా వెళ్ళేందుకు వెనుతిరిగాడు అంతే అతని తలమీద పిడుగుల వర్షం కురిసినట్లు గదాఘాతాలు తగిలాయి రాకుమారునికి బలమైన గాయాలయ్యాయి అతడు సొమ్మసిల్లి నేలకొరిగాడు దొంగచాటుగా అతనిని గాయపరచిన రాక్షసుడు ముందుకువచ్చి, అతని కాళ్ళూ, చేతులు బంధించి ఒక చీకటి గదిలోకి లాగుకొని వెళ్ళాడు అక్కడ ఆ రాకుమారుడు బందీ అయ్యాడు నిట్జర్ చెల్లెలు అతని దురవస్థచూచి కనికరించింది అన్నకు తెలియకుండా ఆమె అతనికి సపర్యలు చేసింది ఆ సపర్యల వల్ల అతడుతేరుకున్నాడు ఆమె ఆదరణ లభించకపోతే డీట్రిక్ ఏమి అయ్యేవాడో!

డీట్రిక్ జాడ తెలియక హిల్డే(బ్రాండ్, రెన్‌ట్విన్‌లు ఆందోళన చెందారు కాని అంతలోనే ఊరట చెందారు ఆ మహా యోధుడు సురక్షితంగా జరాస్‌పంట్ భవనానికివెళ్ళి ఉంటాడని వారు అనుకున్నారు వారూ ఆ భవనం వెతుక్కుంటూ వెళ్ళారు

హిల్డే(బ్రాండ్, రెన్‌ట్విన్‌లు వర్జినల్ రాణి భవనం చేరుకున్న తరువాత, డీట్రిక్ నిట్జర్ భవనంలో బందీ అయ్యాడని తెలిసింది ఈ వార్తవిని హిల్డే(బ్రాండ్ నిర్ఘాంతపోయాడు వర్జినల్ రాణి ఎంతో విచారించింది హిల్డే(బ్రాండ్ వెంటనే బెర్న్ పట్టణానికి బయలుదేరి వెళ్ళాడు అనేక యుద్ధాలుచేసి రాటుతేలిన పలువురు యోధులను వెంటబెట్టుకొని, హుటాహుటిగా నిట్జర్ భవనానికి తరలి వెళ్ళాడు బెర్న్ యోధులు ఆ భవనాన్ని ముట్టడించారు పన్నెండుమంది రాక్షసులు వారిని ఎదుర్కొన్నారు యుద్ధం హోరాహోరీగా సాగుతున్నది అదను కనిపెట్టి డీట్రిక్ ఖైదునుంచి తప్పించుకొనివచ్చి తన యోధులకు అండగా నిలిచాడు వారి ఉత్సాహం ద్విగుణీకృతం అయింది అమితమైన ఆవేశంతో వారు విజృంభించారు రాక్షసుల వారి పరాక్రమానికి తట్టుకోలేకపోయారు ఒకరి తరువాత ఒకరు కారు చిచ్చులోపడిన శలభాలవలె నామరూపాలు లేకుండా అంతరించిపోయారు బెర్న్‌వీరులు నిట్జర్‌నుకూడా హతమార్చేవారేకాని, అతని చెల్లెలి ప్రార్థన మన్నించి డీట్రిక్ వారిని వారించాడు నిట్జర్ ప్రాణాలతో బయటపడ్డాడు

అటు తరువాత బెర్న్ వీరులందరూ కలసి వర్జినల్ రాణివద్దకు బయలుదేరారు దారిలో వారికి మళ్ళీ ఒక మరుగుజ్జు ఎదురయ్యాడు వర్జినల్ రాణి భవనాన్ని జానీబాస్ పెద్ద సైన్యంతో ముట్టడించాడనీ, ఆమె ధరించే కిరీటం, ఒక పవిత్రహారం తనకు ఇమ్మంటూ వాడు ఆమెకు వర్తమానం పంపాడనీ, ఆ మరుగుజ్జు తెల్పాడు ఈ వార్త విన్న వెంటనే డీట్రిక్ తన యోధులతోసహా వాయువేగంతో అక్కడకు వెళ్ళాడు భవనానికి కొంత దూరంలో ఉండగానే డీట్రిక్ జానీబాస్‌ను గుర్తించాడు వాని చేతిలో ఇనుప యంత్రం ఒకటి ఉన్నది దానితో వాడు మాయలు చేస్తున్నాడు డీట్రిక్ మెరుపులావెళ్ళి ఆ యంత్రాన్ని తన ఖడ్గంతో తుత్తునియలు చేశాడు అప్పటి కప్పుడే టిరోలిస్ పర్వతాలు ఫెళఫెళా విచ్చుకున్నాయి పెద్ద పెద్ద మంచు రాళ్ళు భయంకరమైన శబ్దంతో విరుచుకుపడ్డాయి ఆ బీభత్సంలో జానీబాస్ సైన్యం సంపూర్ణంగా నాశనమైపోయింది ఆ తరువాత మళ్ళీ ప్రశాంత వాతావరణం ఏర్పడింది

వర్జినల్ రాణి తన భవనంలో ఎత్తైన ఆసనం మీద కూర్చుని ఈ సంఘటనలన్నీ చూచింది ఆమె ముఖం ఆనందంతో వెల్లి విరిసింది కిరీటంలోని వజ్ర వైఢూర్యాలు వింత కాంతులీనుతున్నాయి సఖియలు ఆమె పాదాలవద్ద కూర్చుని ఉన్నారు అప్పుడా రాణి సౌందర్యం ఎంతటివారినైనా ముగ్ధులను చేసేట్లుగా ఉన్నది ఇంతలో డీట్రిక్ రాకుమారుడు అక్కడికి వచ్చాడు వర్జినల్ రాణి ఎదురువెళ్ళి ఆ మహా వీరునకు స్వాగతం చెప్పింది టిరోలిస్ రాజ్యానికి రాక్షసుల బెడద పోగొట్టినందుకు అతనిని కొనియాడింది

అనంతరం డీట్రిక్ రాకుమారుడు, వర్జినల్ రాణి తామిదివరకే ఒకరి నొకరు ప్రేమించుకున్నట్లు తెలుసుకున్నారు ఒక శుభ ముహూర్తాన వారిద్దరికి వైభవోపేతంగా వివాహం జరిగింది డీట్రిక్ రాకుమారుడు తన యోధులతో సహా కొంతకాలం అక్కడే ఉన్నాడు అటు తరువాత అంతా కలిసి బెర్న్ రాజ్యానికి తిరిగి వెళ్ళారు ★


**యూనిటీ** ట్రేడ్‌మార్కును చూడండి—నకిలీ సేఫ్టీపిన్నులు చాలా వున్నాయి




* సాటిలేని నాణ్యత
* తిరుగా చేయబడ్డ పైభాగం
* సూది మొనలు
* దట్టమైన పూర్తి నికెల్ ప్లేట్
* ఒకటొరకపు ఫినిష్

భారతదేశంలో తయారుచేయువారు :
గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు :
నెటిల్‌ఫోల్డ్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నెం 1502 బొంబాయి

NF 4890 A